**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.31-01-2018.**

# <u>పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నిందితునకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.218/2015 సెక్షన్ 353 ఐ.పి.సి** కేసులో నిందితుడైన హరియాన స్టేట్‌కు చెందిన సంజై కుమార్ అలియాస్ సంజు కేసరి (35) కు ఈ రోజు అనగా ది.31.01.2018న మొదటి స్పెషన్ మెజస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.2,000 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో అవుట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ శ్రీ కె.ఎస్.ఎన్.మూర్తి గారు ది.18.04.2015వ తేది రాత్రి 20.45 గంటల సమయంలో డ్యూటీలో ఉండగా 21.10 గంటలకు ఆటోనగర్ నుండి హైదరాబాద్ వెళ్ళు బస్సు డ్రైవర్ గారు ఓ.పి దగ్గరకు వచ్చి ఒక వ్యక్తి బస్సులో గొడవ చేస్తున్నాడు అని చెప్పగా వెంటనే డ్యూటిలో ఉన్న హెచ్‌సి-677 మరియు హెచ్‌జి-252 గార్లను పంపగా ఆ వ్యక్తి బస్సులో మధ్యం సేవించి బస్సులో ప్రయాణికులపై తిరగ పడుతుండగా సదరు నిందితుడిని ప్రయాణికుల సహాయంతో ఓ.పికి తీసుకుని రాగా ఎస్ఐ శ్రీ మూర్తిగారు విచారించుచుండగా సదరు వ్యక్తి ఒక్కసారిగా ప్రక్కనే ఉన్న కర్రతో ఎస్ఐగారిని కొట్టి తన విధులకు ఆటంక పరచడం జరిగింది. ఈ క్రమంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.మోహనరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన హరియాన స్టేట్‌కు చెందిన సంజై కుమార్ అలియాస్ సంజు కేసరి (35) నేరం ఒప్పుకున్నందున మొదటి స్పెషల్ మెజస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీ రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.31.01.2018న నిందితులకు రూ.2,000 జరిమానా విదించడం జరిగింది.

---xx---